శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## రాష్ట్రంలో చుక్కల భూములకు పరిష్కారం చూపిన ఏకైక సిఎం జగన్



**పొదలకూరు ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** రాష్ట్రంలో 2 లక్షలా 60 వేల ఏకరాల చుక్కల భూములకు శాశ్వీత పరిష్కారం చూపిన ఏకైక ముఖ్యమంత్రి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కున్నారు. మండలంలోని చెన్నారెడ్డిపల్లి గ్రామంలో శనివారం ఆయన పర్యటించి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో ప్రతి ఇంటికి ఒకటో తేది టంచనగా పెన్షన్ అందిస్తు సంక్షేమపథకాలు అభివృద్ధి పథకాలను సకాలంలో మంజూరు చేస్తు పేదల పక్షాన పనిచేస్తున్న ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని ఆయన ప్రశంసించారు.ఒక్క చెన్నారెడ్డిపల్లి గ్రామ పంచాయితీలో 2019-24 మద్యకాలంలో 7 పాయింట్ 18 కోట్ల రూపాయాలు అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేసినట్లు మంత్రి కాకాణి వెల్లడించారు.చెన్నారెడ్డిపల్లి పంచాయితీలో 257 మంది లబ్ధిదారులకు 303 ఏకరాల భూమి పట్టాలు పంపీణి చేసినట్లు కాకాణి తెలిపారు. 47.50 లక్షల రూపాయాలతో సిసిరోడ్లు ,సైడు కాలువలు ప్రారంభించినట్లు మంత్రి పేర్కున్నారు. సర్వేపల్లి దౌర్భాగ్యం ఏందంటే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నియోజకవర్గంలో ఏ ఊరు ఎక్కడుందో తెలియదని డ్రైవర్ సహాయం లేకుండా ఒక్క ఊరుకి వెళ్లలేని పరిస్థితి అని నెల్లూరు అల్లీపురం మాత్రమే ఆయనకు తెలుసునని ఇది సర్వేపల్లి ప్రజల దౌర్భాగ్య పరిస్థితి అని ఇది గుర్తురిగిని వారి పార్టీనాయకులు కూడా మదన పడుతున్నారని, జరగబోయే ఎన్నికల గురించి ఇరుపార్టీల సర్వేలలో సోమిరెడ్డి ఓటమి తప్పదని తేలిపోయిందని చంద్రబాబునాయుడు అంటే ఇష్టమైన వారు కూడా ఎక్కడ సోమిరెడ్డి ఓడి పోతున్నాడని ఓటర్లు నిర్ణయించుకొని సోమిరెడ్డి పేరు చెబితే చీదరించుకుంటున్నారని ఆయన ఆరోపించారు.ఈకార్యక్రమంలో అధికారులు, వైసిపి నేతలు, కార్యకర్తలు,కాకాణి అబిమానులు పేర్కున్నారు.

## టీకాలపై అవగాహన కల్పించాలి




**నెల్లూరు ఫిబ్రవరి 3, ప్రభాతవార్త-వైద్యం** వ్యాధి నిరోధక టీకాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య పేర్కొన్నాడు. శనివారం నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్ఓ కార్యాలయంలోని సమావేశమందిరంలో పెంచలయ్య అధ్యక్షతన ఆత్మకూరు డివిజను, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే వైద్యాధికారులకు, ఆరోగ్య పర్యవేక్షకులకు వ్యాక్సిన్ ప్రివెంటబుల్ డిసీజ్ సర్వేలెన్సు కార్యశ్రాల జరిగింది. ఈ సందర్భంగా పెంచలయ్య మాట్లాడుతూ మార్చి 3న జరిగే పల్స్‌పోలియో కార్యక్రమం అమలుకు కార్యాచరణ ప్రణాళికలను పక్కాగా సిద్ధం చేసుకోవాలని ఆయన ఆదేశించాడు. ఈ నెల 9న జరిగే నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం జరుగుతుందని, 1నుంచి 19 ఏళ్ళ వయస్సు ఉన్న పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను నిర్ధేశిత మోతాదులో నమిలి మ్రింగించాలన్నారు. తద్వారా వారిలో రక్తహీనత నివారింపబడి, ఎదుగుదల సక్రమంగా ఉంటుందన్నాడు. ఈ సమావేశంలో డిఎల్ఏటిఓ డాక్టర్ ఖాదర్‌వలి, డాక్టర్ మోనిక, డాక్టర్ సెలీనాకుమారి, డాక్టర్ రమేష్‌బాబు, డాక్టర్ భాస్కర్, ఎపిడిమాలజిస్ట్ డాక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పంట నమోదు జాబితాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి



**కొడవలూరు ఫిబ్రవరి 03 ప్రభాతవార్త:** కొడవలూరు మండలంలోని రామన్నపాలెం, ఆలూరుపాడు గ్రామాల నందు శనివారం జిల్లా వ్యవసాయాధికారి పి. సత్యవాణి ఇటీవల గ్రామ వ్యవసాయ సహాయకులు నమోదు చేసిన పంట నమోదు జాబితాను పరిశీలించారు. ఈ నమోదు జాబితా పై రైతులను విచారించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమో మాట్లాడుతూ ప్రతి రైతు పంట నమోదు మరియు ఇకెవైసి చేయించుకోవాలని సూచించారు. పంట జాబితా నమోదు ప్రకారంమే పంటభీమా, పంటనష్టం,ధాన్యం కొనుగోలు,సున్నావడ్డీ, పంటఋణాలు తదితర పథకాలు ఆధరపడిఉంటాయనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్యాలయం నుంచి ఎడిఎ నర్‌సోజి, ఎం.ఎ.ఓ లక్ష్మి, విఎఎ నిహారిక, పృధ్వీ, గ్రామ రైతులు పాల్గోన్నారు.

## సచివాలయాల్ని తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్



**కావలి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ శనివారం కావలి నియోజకవర్గంలోని పలు సచివాలయాల్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరు, రూరల్ మండలంలోని గౌరవరం సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ తంతు నిర్వహించారు. సచివాలయాలలో సిబ్బంది పనితీరును పరిశీలించి మందలించారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో శుక్రవారం నుంచి జగనన్న కాలనీలకు అర్హులైన వారికి పూర్తి హక్కులు కల్పించాలనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు వున్నాయని తెలిపారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఏ మేరకు నిర్వహిస్తున్నారో అన్న విషయాలపై కూలంకషంగా పరిశీలించారు.

ఈ నెల 10వ తేది లోపల జగనన్న కాలనీల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తి కావాలని జెసి ఆదర్శ రాజేంద్రన్ ఆదేశించారు. సచివాలయ సిబ్బంది విధులకు సక్రమంగా సకాలంలో హాజరవుతున్నారా లేదా అన్న విషయాలపై కూడా ఆయన చర్చించారు. కావలి ఆర్డీవో శీనానాయక్ మాట్లాడుతూ కావలి డివిజన్ పరిధిలో రెండు మున్సిపాల్టీలు, 163 సచివాలయాల పరిధిలో 18 వేల మంది లబ్దిదారులు జగనన్న కాలనీలలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తి కావాల్సి వుందన్నారు. ఆయా మండలాల తహశీల్దార్లు, ఎంపిడివోలు, ఇవోపిఆర్‌డిల పర్యవేక్షణలో ఈ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. కావలి తహశీల్దార్ మాధవరెడ్డి, ఎంపిడివో ఎ.వి.కృష్ణమోహన్‌లు పాల్గొన్నారు.

## చైర్‌పర్సన్‌ని కలిసిన నూతన జడ్పీ సీఈవో



నెల్లూరు అర్బన్,ఫిబ్రవరి3,ప్రభాతవార్త జిల్లా చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మని, ఎన్. డి.సి.సి.బి మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డిని వారి నివాసంలో నూతనంగా నియామకమైన నెల్లూరు జిల్లా ప్రజాపరిషత్ సీఈఓ కన్నమనాయుడు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.నెల్లూరుకి వచ్చిన ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు.

# గ్రామస్థాయిలో క్రీడలను ప్రోత్సహించేందుకే ఆదుదాం ఆంధ్రా

**నెలూ ్లర్లు,ఫిబ్రవరి3 ప్రభాతవార్త-విద్య** గ్రామస్థాయిలో క్రీడలను, క్రీడాకారులను అభివృద్ధి చేసేందుకే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రవేశ పెట్టడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో జరిగిన జిల్లాస్థాయి ఆడుదాం ఆంధ్రా పోటీల ముగింపు సందర్ధంగా విజేతలైన వారికి బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని విజేతలకు పురస్కారాలు,ట్రోఫీలతోపాటూ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు జిల్లాస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన క్రీడాకారులు రా ష్ట్రస్థాయిలో కూడా రాణించి జిల్లా ఖ్యాతిని ఇనుమడింప



చేయ్యాలని కోరారు. గతంలో క్రీడలను ఎటువంటి మౌళిక వసతులు ఉండేవి కావని, స్వయం కృషితోరాణితే వారికి మాత్రమే గుర్తింపు దక్కేదన్నారు. గతానికి బిన్నంగా ప్రస్తుతం ముఖ్యమంత్రి క్రీడల అభివృద్ధి ప్రత్యేక ప్రణాళిక అవలంబిస్తున్నారని తెలిపారు. విద్యార్ధుల తల్లిదండ్రుల్లో కూడా క్రీడల పట్ల నిర్లక్ష్యం కనిపిస్తుంది, వీరి వైఖరి మారాలన్నారు. క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్ ఉందన్నారు.తాను జిల్లా పరిషత్‌చైర్మన్‌గా ఉన్నప్పుడు క్రీడల అభివృద్ధికి రూ.50లక్షలతో గ్రిగ్‌మోమెరియల్‌ను ప్రారంభించటం జరిగింని గుర్తుచేశారు. జిల్లా కలెక్టర్ హరినారాయణన్ మాట్లాడుతు రోజువారీ దైనందిన జీవితంలో క్రీడలు భాగస్వావ్యం కావాలన్నారు. నేటి యా ంత్రిక జీవితంలో చిన్న తనంలోనే యువతకు శారీరక రుగ్మతులు వస్తున్నాయని, దీనిని నివారించేందుకు అందరూ వ్యాయామం, క్రీడలను తప్పక అలవాటుచేసుకోవాలన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు, క్రీడల అభివృద్ధి కోసం 45రోజులపాటూ సచ్చివాలయ స్థాయినుండి రాష్ట్రస్థాయి వరకు ఆదుదాం ఆంధ్రా పోటీలను నిర్వహించటం జరిగిందన్నారు. జెడ్పీచైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, మేయర్ పి.స్రవంతి, మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, జిల్లా క్రీడాధికారి ఆర్‌కె.యతిరాజ్, అడిషనల్ కమిషనర్ శర్మద, ఆర్డీఓ మలోలా, ప్రసాదరవు, విజయ్‌కుమార్, కోచ్‌లు, వ్యాయామ ఉపాధ్యాయులు, తదితరులుపాల్గొన్నారు.

# రహదారి భద్రత.. అందరి బాధ్యత

**కోవూరు,ఫిబ్రవరి03ప్రభాతవార్త** హనదారులు రహదారి భద్రతా నియమాలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని జిల్లా ఏస్పీ డాక్టర్ తిరుమలేశ్వర రెడ్డి తెలిపారు. కోవూరులోని గంగవరం గ్రామ పంచాయితీలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జాతియ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రత్యేక అవగాహనా సదస్సులు నిర్వహించారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు చట్టపరంగా మోటరు వాహనాల లైసెన్స్ తీసుకోవాలన్నారు.ప్రధానంగా డ్రైవింగ్ అనేది వ్యక్తిగత అనుభవంగా కాకుండా సామాజిక భాద్యతగా గుర్తించాలన్నారు. ముఖ్యంగా అతివేగం, డ్రైవర్‌ల నిర్లక్ష్యం, అవగాహనా లోపంతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు.ఎక్కువ రోడ్డు ప్రమాదాలు




ప్రయాణంలో మోబైల్ వాడకం, మద్యపానం, అతివేగం వల్ల జరుగుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలు తగ్గే అవకాశం వుంటుందన్నారు. గత ఏడాది జరిగిన రోడ్డు ప్రమాదాలలో 220 మంది కేవలం హెల్మట్ లేని కారణంగానే మృతి చెందారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకోని మోటర్ సైకిల్ నడిపేవారు తప్పక హెల్మేట్ దరించాలన్నారు. ముఖ్యంగా ద్విచక్రవాహనంలో ప్రయాణించే విద్యార్థులు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి వుండాలని, రోడ్డు సామర్థ్యాన్ని అనుసరించి వేగాన్ని అదుపు చేసుకోవాలన్నారు. తక్కువ సామర్థ్యం కల రోడ్లపై అతి వేగంగా బైక్‌లు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంబవిస్తున్నాయన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకోని విద్యార్థులు ట్రాఫిక్ నిబందనలు తప్పని సరిగా పాటించాలని కోరారు. డ్రైవింగ్ లైసెన్స్ అనేది సామాజిక భాద్యతగా ప్రతి విద్యార్థి చేసుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో అడిషనల్ ఏస్పీ సిహెచ్ సౌజన్య,క్రైం అడిషనల్ ఏస్పీ ఎవిఆర్.పిబి ప్రసాద్,నెల్లూరు రూరల్ డిఏస్పీ విరాంజనేయ రెడ్డి, ట్రాఫిక్ డిఏస్పీ అబ్దుల్ సుభాన్,కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ కె సందీప్ కుమార్‌లు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గోన్న విద్యార్థులచే రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోవూరు సిఐ టి.వి. శ్రీనివాసులు, ఎస్‌బి సిఐ రామకృష్ణా రెడ్డి, కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్,వివిద విబాగాది పతులు ,ఆధ్యాపకులు వున్నారు.

# రేపటి నుంచి జిల్లాలో ఇంటర్ ప్రయోగపరీక్షలు

-పరీక్షల నిర్వహణకు 128 కేంద్రాల ఏర్పాటు
-పాల్గొన నున్న 20674మంది విద్యార్థులు
-సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూం ఏర్పాటు
-పర్యావరణ పరీక్ష ఈనెల23కు వాయిదా
-ఆర్ఐఓ డాక్టర్ ఏ.శ్రీనివాసులు వెల్లడి

**నెల్లూరు,ఫిబ్రవరి3 ప్రభాతవార్త-విద్య** ఈనెల 5వ తేదీ నుండి నూతన నెల్లూరు జిల్లాలో ఇంటర్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ పరీక్షలు జరుగనున్నాయని ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి డాక్టర్ ఏ.శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం నగరంలోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐఓ మాట్లాడుతు ఈనెల 5వ తేదీనుండి 20వతేదీ వరకు ఇంటర్ ఒకేషనల్ విద్యార్థులకు ప్రయోగ పరీక్షలు జరుగనున్నాయని, అలాగే జనరల్ విద్యార్థులకు ఈనెల 11నుండి 20వ ప్రయోగ పరీక్షలు నిర్వహించేందుకు అన్నీ ఏర్పాట్లు పూర్తిచేయటం జరిగిందన్నారు. నూతన జిల్లా వ్యాప్తంగా ఈ ప్రయోగ పరీక్షల నిర్వహణకు 128 కేంద్రాలను



ఎంపిక చేయటం జరిగిందన్నారు. 20674మంది విద్యార్థులు ఈ ప్రయోగ పరీక్షల్లో పాల్గొననునాన్నరని వీరికి ఉదయం 9 గంటలనుండి 12 గంటలవరకు, మధ్యాహ్నం 2నుండి 5 గంటల వరకు పరీక్షలు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. ప్రయోగ పరీక్షలు జరుగుతున్న కేంద్రాల్లో తరగతులు నిర్వహించకూడదని, అలాగే ప్రాక్టికల్స్‌కి హాజరైయ్యే విద్యార్థులు,సిబ్బంది తప్ప మరెవ్వరు ఆయా ప్రాంగణంలో ఉండకూదన్నారు. ఈ ప్రయోగ పరీక్షల నిర వ్వహణ కోసం డిఈసి కమిటి , 4 ఫ్లైయింగ్‌స్క్వాడ్ బృందాలతోపాటూ ఉన్నతాధికారులను వినియోగించుకోనున్నామన్నారు. అలాగే ఈప్రయోగ పరీక్షలు జరిగే అన్నీ కేంద్రాల్లో సిసి కెమెరాలను ఏర్పాటుచేయటం జరిగిందని పూర్తి పారదర్శకంగా ఈ పరీక్షలు జరగాలన్నారు. పరీక్షల నిర్వహణలో తలెత్తిన సమస్యలను తక్షణం పరిష్కరించేందుకు తమ కార్యాయంలో కంట్రోల్‌రూంను ఏర్పాటుచేయటం జరిగిందని, విద్యార్థులు వారి సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చేందుకు 0861-2320312 నెంబర్‌కు కాల్ చేయ్యాలని సూచించారు.పరీక్షల నిర్వహణలో అవకతవకలను పాల్పడితే అటువంటి కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని, అవసరమైతే అనుమతులు కూడా ర్దుచేస్తామన్నాని హెచ్చరించారు. పరీక్షల నిర్వహణలో విద్యార్థులకు అధిక మార్కులు వేయిస్దామంటూ కొన్ని యాజమాన్యాలు డబ్బులు వసూ ్లల్లు చేసిన ఘనటలను తమ దృష్టికి వచ్చాయని అటువంటి కళాశాలలపై బోర్డుకు రిపోర్టు చేయటం జరిగిందన్నారు. ఇటువంటి మోస పూరిత మాటలను నమ్మవద్దని ఆనయ విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు బాగా చదవి మంచి మార్కులు తెచ్చుకోవాలని కోరారు. 3వ తేదీన నిర్వహించాల్సిన పర్యావరణ విద్య పరీక్షను బోర్డు ఆదేశాల మేరకు ఈనెల 23కు వాయిదా వేయటం జరిగిందని,దీనిని విద్యార్థులు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి మధుబాబు, డిఈసీ సభ్యులు బి.దీన్‌దయాల్, పి.వేణుగోపాల్‌రెడ్డి, కె.కొండయ్య, డి.ఆదినారాయణరావు, పి.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో వైభవంగా శ్రీ జగన్నాధుని రధయాత్ర





**నెలూ ్లరు,ఫిబ్రవరి3 ప్రభాతవార్త-విద్య** అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్య సంఘం(ఇస్కాన్) ఆధ్వర్యంలో శనివారం 11వ శ్రీ జగన్నాధరథయాత్ర కార్యక్రమం వైభవోపేతంగా సాగింది. నగరంలోనిస్థానిక సంతపేట నాలుగుకాళ్ల పండపం వద్ద నుండి ప్రారంభమైయ యాత్ర ఏసీబొమ్మ సెంటర్,ట్రంక్‌రోడ్డు, విఆర్‌సి సెంటర్,ముత్తుకూర్ గేట సెంటర్,మినిబైపాస్‌ల మీదుగా అన్నమయ్య సెంటర్,నుండి పివిఆర్ కళ్యాణమండపం వరకు సాగింది. రధయాత్రలో వాహనంపై ఉన్న జగన్నాధ్,బలదేవ్,సుభద్ర,దేవులకు ప్రత్యేక పూజలను నిర్వహించి 56 రకాల వంటకాలతో(చ్ఛపన్‌బోగ్)నివేదించారు. దేవతా మూర్తులను చూసేందుకు పురప్రముఖులు, భక్తులు పెద్దసంఖ్యలోపాల్గొని స్వామి వార్లను దర్శించి తీర్ధ ప్రసాదలు స్వీకరించి తరించారు. రధయాత్ర జరిగిన ప్రాంతం మెత్తం రంగవల్లుతు, భక్తుల కోలాటాలు, విద్యుత్ దీపాలంకరణలతో ఎంతో సుందరంగా దర్శనమిచ్చింది. నగరం శ్రీ కృష్ణ జగన్నాధ నామ స్మరణలతో మారుమోగింది.






## తహాశీల్దార్‌ను హత్యచేసిన వ్యక్తులను వెంటనే శిక్షించండి



**నెల్లూరు అర్బన్,ఫిబ్రవరి3,ప్రభాతవార్త :** విశాఖపట్నం జిల్లా రూరల్ తహాశీల్దారుగా పనిచేస్తున్న వైస్.రమణయ్య అనే తహాశీల్దార్‌ను ఈ రోజు కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు అతి కిరాతకంగా తలపై కొట్టి హత్య చేయడం జరిగింది.దీంతో తలపై కొట్టి హత్య చేయడం జరిగింది.దీంతో రాష్ట్రంలో ఉన్న రెవెన్యూ ఉద్యోగులంతా దిగ్భ్రాంతికి గురైన సంఘటన పట్ల ఆంధ్రప్రదేశ్‌రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్రశాఖ వెంటనే స్పందించి తహాశీల్దార్ రమణయ్యను హత్య చేసిన ముద్దాయిని వెంటనే అరెస్టు చేయాలని దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూజిల్లాలోని రెవెన్యూ ఉద్యోగులను అందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.వారి పిలుపు మేరకు ఈ రోజు నెల్లూరు జిల్లాలో ఆంధ్రప్రదేశ్,రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్,శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ పక్షాన అన్ని మండలాల్లోనూ కలెక్టరేట్ కార్యాలయం వద్ద రెవెన్యూ ఉద్యోగులందరూ కూడా స్వచ్ఛందంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.జిల్లాశాఖ తరుపున ఎవరైతే రమణయ్య తహాశీల్దార్‌ను అతికిరాతకంగా హత్యచేశారో వాళ్లని వెంటనే పట్టుకుని శిక్షించాలని ఏపీఆర్ఎస్ఏ నెల్లూరు జిల్లా శాఖ తరుపున కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అల్లంపాటి పెంచల్‌రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి డానియల్ పీటర్‌రావు,జిల్లా కోశాధికారి సతీష్‌కుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు అసోసియేట్ ప్రెసిడెంట్ మురళీ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని మండలాల్లో ఈ నిరసన కార్యక్రమం జరిగిందని పెంచల్‌రెడ్డి తెలిపారు.

## జేసీకి శుభాకాంక్షలు తెలిపిన గ్రామరెవెన్యూ అధికారుల సంఘం

**నెల్లూరు అర్బన్,ఫిబ్రవరి3,ప్రభాతవార్త :** కొత్తగా నెల్లూకు జిల్లాకి బాధ్యతలు స్వీకరించిన జాయింట్ కలెక్టర్ ఆదర్స్ రాజేంద్రన్‌ని కలిసిన జిల్లా గ్రామరెవెన్యూ అధికారుల సంఘం శనివారం మర్యాదపూర్వకంగా జాయింట్ కలెక్టర్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పి. అశోక్‌కుమార్‌రెడ్డి ,కార్య వర్గసభ్యులు ఓ.గున్నయ్య,ఈ.తిరుమలరాజు,నాగేంద్ర,కుమార్‌పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ్‌రెడ్డి స్మృతివనం ఏర్పాట్లు పరిశీలించిన రాజగోపాల్‌రెడ్డి



**ఉదయగిరి,ఫిబ్రవరి3,ప్రభాతవార్త :** మండలంకేంద్రమైన ఉదయగిరిలోని శ్రీ మేకపాటి గౌతంరెడ్డి వ్యవసాయకళాశాలలో గౌతమ్‌రెడ్డి స్మృతివన ఏర్పాట్లను ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పరిశీలించారు.శనివారం ఉదయం వ్యవసాయ కళాశాలను సందర్శించిన ఆయన మాట్లాడుతూ నెల్లూరు,ప్రకాశం,కడప,కర్నూలు జిల్లాలకు ముఖద్వారంగా ఉన్న ఉదయగిరిలో మేకపాటి గౌతంరెడ్డి వ్యవసాయకళాశాల ఉందని రాబోయే రాజుల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులతో వ్యవసాయ యూనివర్సిటీగా రూపుదిద్దుకుంటుందని తెలిపారు.ఉదయగిరి ఈ పర్యటన ప్రాంతంగా కేంద్ర మంత్రివర్యులు కిషన్‌రెడ్డిని కోరగా వారు సానుకూలంగా స్పందించిన విషయాన్ని తెలిపారు.వ్యవసాయకళాశాలలో 100ఎకరాల విస్తీర్ణంలో మేకపాటి గౌతమ్‌రెడ్డి స్మృతివనం దాదాపు 5కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం జరుగుతుందని చెప్పారు.ఈకార్యక్రమంలో అగ్రికల్చర్ కాలేజ్ డీన్ గోపాలకృష్ణ జడ్పికోఆప్షన్ సభ్యులు షేక్.గాజుల తాజుద్దీన్,వైసీపీ బీసీ నాయకులు మట్ల లక్ష్మయ్య,మట్ల రామయ్య,పార్టీ నాయకులు ,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంఈఓ తోట శ్రీనివాసులు



**ఉయదగిరి,ఫిబ్రవరి3,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని ఉదయగిరి బీసీ ఉర్దూ పాఠశాలను విద్యాశాఖ అధికారి తోట శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని అన్ని తరగతుల విద్యార్థుల అభ్యసన సమార్థ్యాలను పరిశీలించినట్లు తెలిపారు.విద్యార్థుల నైపుణ్యం వారి స్థాయి కంటే మెరుగ్గా ఉందని ఉపాధ్యాయుల కృషి అద్భుతంగా ఉందన్నారు.మధ్యాహ్నం భోజం రుచి చూసి విద్యార్థులకు పరిశుభ్రత,నాణ్యమైన భోజనం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్.రఫీ,తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా కాకర్ల సురేష్

**ఉదయగిరి,ఫిబ్రవరి3,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని కృష్ణంపల్లి గ్రామానికి చెందిన గువ్వల క్రీస్తు రోడ్డు ప్రమాదంలో వున్నపూస విరిగి హాస్పిటల్ ఖర్చుల కొరకు ఆర్థిక సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు,కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ దృష్టికి తీసుకుని రాగా,వెంటనే స్పందించిన కాకర్ల సురేష్‌ట్రస్ట్ ప్రతినిధుల ద్వారా వారికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు రామ్మోహన్, ఆదిలక్ష్మమ్మ, అజయ్, రవి, వెంకటమ్మ, బ్రహ్మానాయుడు,ట్రస్ట్ సభ్యులు కిరణ్‌చౌదరి,జల్సా యాదవ్,హరీష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తహాశీల్దార్, సిబ్బంది నిరసన



**మనుబోలు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మనుబోలు తహాశీల్దార్ కార్యాలయంలో శనివారం ఉదయం తహాశీల్దార్ కార్యాలయ సిబ్బందితో తహాశీల్దార్ శివకృష్ణయ్య నిరసన చేపట్టారు. శుక్రవారం విశాఖ జిల్లాకు చెందిన ఓ తహాశీల్దార్‌ను తాను నివసిస్తున్న అపార్టుమెంట్‌లోకి వెళ్లి నలుగులు దుండగులు అతికిరాతకంగా చంపిన సంగతి తెలిసిందే. ఈ హత్య ఘటనకు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా రెవెన్యూ సిబ్బంది ఉలిక్కి పడ్డారు. ఈ సమాచారం అందుకున్న తహాశీల్దార్ శివకృష్ణయ్య తహాశీల్దార్ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించి ఈ ఘటనను ఖండించారు. నల్లబ్యాడ్జీలు ధరించి కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. తహాశీల్దార్లకు రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీటీ శ్రీకాంత్, ఆర్ఐ శివ, జూనియర్ అసిస్టెంట్ బాబు, వీఆర్వో నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు పొదలకూరులో ఆర్యవైశ్యసంఘం కొత్త కమీటి నియామకం

**పొదలకూరు ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** పట్టణంలో వెలసియున్న శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానం నందు పొదలకూరు మండల ఆర్యవైశ్య సంఘం కొత్త కమీటి నియామకం ఆదివారం నిర్వహించనున్నట్లు కమీటి నాయకులు తెలిపారు. నెల్లూరు జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం అద్యక్షులు అమర్తలూరు చెంచయ్య ఆదేశాల మేరకు పొదలకూరు మండల ఆర్యవైశ్య సంఘం కాలపరిమితి పూర్తి కావడంతో నూతన కమీటి నియామకం కోరకు అలాగే అనుబంధ సంఘాల నియామకం కొరకు ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రతి ఒక్క ఆర్యవైశ్య సోదరులు పాల్గోనాలని పిలుపునిచ్చారు.

## పదవి విరమణ చేసిన తెలుగు పండిట్‌కు సన్మానం




**మనుబోలు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** మనుబోలు ప్రభుత్వ బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవరి 31వ తేదీ పదవి విరమణ చేసిన తెలుగు పండిట్ గుర్రాల హల్లెలూయా కుమారిని శనివారం సాయంత్రం హెచ్ఎం వసంతకుమారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎంపీపీ గుండాల వజ్రమ్మ, వైస్ ఎంపీపీ తిక్కవరపు వెంకట రమణారెడ్డి, వైకాపా మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ దువ్వూరు రాజేశ్వరి, వైకాపా యువనేత రెడ్డి సంఘ ఉపాధ్యక్షులు రవీందర్‌రెడ్డి తెలుగు పండిట్‌గా ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఆమె ప్రభుత్వ స్కూల్‌లో పనిచేసి టీచర్‌గా మంచి పేరు తెచ్చుకున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా హల్లెలూయా కుమారి, రిటైర్డ్ లెక్చరర్ విజయకుమార్ దంపతులను శాలువాలు కప్పి పూలమాలలు వేసి సత్కరించారు. బాలుర, బాలికల టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు. స్నేహితులు, బంధువులు, తదితర ఉద్యోగుల సమక్షంలో ఈ పదవి విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చిల్లకూరు ఏపీ రెసిడెన్సి స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్కే మీరాసాహెబ్, రిటైర్డ్ లెక్చరర్ ఆంద్రూస్ బాబు, జానకి రామయ్య, జయకుమార్, స్టెల్లా, వేముల విజయకుమార్, మేరి రూప్ దంపతులు పాల్గొన్నారు. వైస్ ఎంపీపీ తిక్కవరపు వెంకటరమణారెడ్డి, వైకాపా నాయకులు దువ్వూరు సుధాకర్‌రెడ్డి, స్కూల్ సిబ్బంది ఎం.రమేష్, హసీనా, ఎం.ఉషాదేవి, పి.ప్రమీళారాణి, ఉషాకుమారి, హేమలత, సువర్ణ, ప్రియాంక, కృష్ణజ్యోతి, అలివేలమ్మ, హసీనా తదితరులు పాల్గొన్నారు.

## అండగా మేముంటాం- కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** పాత వెల్లంటి అరుంధతి వాడలో జువ్వల సీనయ్య ఇంటికి వెళ్లి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, సోదరుడు గిరిధర్‌రెడ్డి రూ.10లక్షల రూపాయల చెక్కును వారి కుటుంబానికి అందించారు. నగరంలో రా కదిలిరా బహిరంగ సభకు హాజరై తిరుగు ప్రయాణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శీనయ్య కుటుంబానికి టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మేమున్నాం అధైర్యపడొద్దు అంటూ ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ప్రమాదంలో గాయపడ్డ ఇద్దరికి రూ.50వేల రూపాయలు, మరో 6మందికి రూ.10వేల రూపాయిల లెక్కన ఆర్థిక సాయం అందించారు. ఎప్పుడు ఏ అవసరం వచ్చినా కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి అండగా నిలుసానతమని ఆ కుటుంబాలకు ధైర్యాన్ని ఇచ్చారు.

## పార్టీలకతీతంగా మైనార్టీ అభ్యర్థిని గెలిపించుకుందాం



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి కార్యాలయంలో నెల్లూరు నగర ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ అహ్మద్‌ను పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు గొంతు నొక్కుతుంటే మన ప్రియతమ నేత జగన్‌మోహన్‌రెడ్డి మైనార్టీలకు పెద్ద పీట వేస్తున్నాడని అన్నారు. సామాన్యుడు, సౌమ్యుడు అయిన ఖలీల్ అహ్మద్‌ను రాజకీయాలకు అతీతంగా నగ ఎమ్మెల్యేగా గెలిపించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డికి నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో శనివారం పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ కార్పొరేటర్ సత్తార్, బారా సాహిద్, దర్గా చైర్మన్ ఇస్మాయిల్ ఖాదరి, మాజీ చైర్మన్ రజాక్, ఉమర్, రియాజ్, జాకీర్, అలీబాయి, మౌలాలి, అంజాద్, సీహెచ్ సూరిబాబు, పలువురు ముస్లిం, మైనార్టీ నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అపుస్మా ఆధ్వర్యంలో టాలెంట్‌టెస్ట్ నిర్వహణ అభినందనీయం




**నెల్లూరు,ఫిబ్రవరి3 ప్రభాతవార్త-విద్య :** జిల్లా అపుస్మా ఆధ్వర్యంలో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు టాలెంట్‌టెస్టును నిర్వహించటం అభినందనీయమని తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం నగరంలోని స్థానిక టౌన్‌హాల్‌లో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతుల అందజేత కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అపుస్మా విద్యార్థులకు టెస్టు నిర్వహించి, ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులు అందించటం సంతోషదాయకమన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను భషిర్గతం చేసేందుకు ఇటువంటి పరీక్షలు ఉపకరిస్తాయని, భవిష్యత్‌లో కూడా ఇటువంటికి మరిన్ని చేయ్యాలన్నారు. అనంతరం అపుస్మా జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్ మాట్లాడుతు మైదిలీ మనోహర్‌రెడ్డి మెమోరియల్ లాటెంట్‌సెర్చ్ పేరుతో నిర్వహించిన ఈ పోటీల్లో జిల్లాలోని 150 పాఠశాలలనుండి 434మంది 10వ తరగతి విద్యార్థులు హాజరైయ్యారన్నారు. వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన 10మంది విద్యార్థులకు ఒక్కొక్కరికొ రూ.2000 పురస్కారం అందించటం జరిగిందని, అలాగే తరువాత స్థానం దక్కించుకున్న 10మంది విద్యార్థులకు రూ.1000, ప్రతి పాఠశాలలోని మెదటి విద్యార్థికి రూ.500 చొప్పున పురసా ్కరం అందించటం జరిగిందన్నారు.అపుస్మా స్కూల్స్ విద్యార్థులకు నిర్వహించిన ఈ పోటీల వలన రానున్న10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు మరింత ఉత్సాహవంతంగా పాల్గొంటారని పేర్కొన్నారు. అనంతరం విజేతలకు నగదు పురస్కారాలను అందించారు.ఈ కార్యక్రమంలో అపుస్మా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ స్థలం స్వాధీనం



**వింజమూరు,ఫిబ్రవరి3,ప్రభాతవార్త :** వింజమూరులోని పాతూరు ప్రాంతంలోని పలుకూరు బావి వద్ద ఉన్న పంచాయతీ ఖాళీస్థలాన్ని శుభ్రపరచి స్వాధీనం చేసుకున్నట్లు సర్పంచ్ నల్లగొండ్ల సృజన తెలిపారు. ఈస్థలంలో పంచాయతీ కి ఆదాయం వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేసి ఆప్రాంతంలో చిల్డ్రన్‌పార్క్ ఏర్పాటు చేసి చిన్నారులకు ఆహ్లాదాన్ని కలిగించేలా ఈప్రాంతాన్ని ఉపయోగిస్తామన్నారు. ఈప్రాంతాన్ని ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరమైన, శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## శంఖవరంలో కాలువ పూడికతీత పనులు



**వింజమూరు,ఫిబ్రవరి3,ప్రభాతవార్త :** వింజమూరు మండలం శంఖవరంలో మురుగుకాలువల్లో పూడికను తీశారు .సర్పంచ్ భోగిరెడ్డి మల్లీశ్వరి సూచనల మేరకు పంచాయతీ కార్యదర్శి సురేష్ గ్రామంలోని మురుగుకాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తీయించారు. దాంతో మురుగునీరు సాఫీగా వెళ్ళేలా చర్యలు చేపట్టారు. కార్యదర్శి మాట్లాడుతూ గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మురుగునీరు నిల్వలేకుండా చేయాలనే ఉద్దేశంతో కాలువలో పూడికతీత పనులు చేపట్టామన్నారు. ఈకార్యక్రమంలో భోగిరెడ్డి వెంకటరమణారెడ్డి , నాగిరెడ్డి, సానా గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి హయాంలో పెట్టుబడులు కళకళ

**వింజమూరు ,ఫిబ్రవరి3,ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో పెట్టుబడులతో కలకల లాడేదని, జగన్ పాలనలో గంజాయి తో కల కలలాడుతుందని మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావ్ పేర్కొన్నారు. శనివారం వింజమూరు పంచాయతీలోని వడ్డిపాళెం, అరుందతీయవాడలో బాబు షూరిటీ – భవిష్యత్ గ్యారంటీ , ప్రజా దీవెన యాత్ర కొనసాగింది. అరుందతీయవాడలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి బొల్లినేని వెంకటరామారావ్ ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. టిడిపి అధికారంలోకి రాగానే టిడిపి, జనసేన రూపొందించిన ఉమ్మడి మానిఫెస్టోను సమర్ధవంతంగా అమలు చేస్తారని, నేడు దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా దాని మూలాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉండడం జగన్‌రెడ్డి అరాచకపాలనకు నిదర్శనమన్నారు. వైసిపి నేతల కనుసన్నల్లో రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా స్మగ్లింగ్ జరుగుతుందనా న్నరు. గంజాయి మత్తులో పడి యువత జీవితాలు నాశనమవుతున్నాయన్నారు. ఇప్పటి వరకు అధికార నాయకులు చేసే గంజాయి వ్యాపారంలోకి పోలీసులు కూడా రంగప్రవేశం చేసి పక్కరాష్ట్రాల్లో పట్టుబడడం సిగ్గుచేటన్నారు. ఈరాష్ట్రాన్ని ఏస్థాయికి దిగజారుస్తున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. 50,892 డియస్సీ ఖాళీపోస్టులు ఉంటే 6,100పోస్టులకు నోటిఫికేషన్ఇచ్చి నిరుద్యోగులను వంచించారన్నారు. డియస్సీ పేరుతో ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జగన్‌రెడ్డి కొత్త డ్రామాకు తెరతీశారన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులను మరోసారి వంచించడానికి జగనో ్మహన్‌రెడ్డి సిద్ధమయ్యాడన్నారు. కావున నిరుద్యోగులు జగన్‌రెడ్డి మోసాన్నిగుర్తించాలన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి, నాయకులు యారం కృష్ణయ్య, చల్లా వెంకటేశ్వర్లు, గూడా నరసారెడ్డి, చల్లా శ్రీనివాసులు, కోడూరు నాగిరెడ్డి, గురజాల వెంకటరమణయ్య, కొండపల్లి వెంకటేశ్వర్లు, బాషా, మాల్యాద్రి, సుధాకర్‌రెడ్డి, వాసునాయుడు, కెఎస్‌నాయుడు, అంకయ్య, ఏగనేని శ్రీనివాసులు, ఎరుకలనాయుడు, దిద్దుగుంట శ్రీను, చావా మహేంద్ర, చెన్నుపాటి ప్రసాద్, రామ్మోహన్, జనసేన నాయకులు ఎస్.కె.సుభాని, ఎస్.కె.ఇ మ్రాన్, బాదుల్లా, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు సర్వసభ్య సమావేశం

వరికుంటపాడు,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త : మండల పరిషత్ సర్వసభ్యసమావేశం ఆదివారం ఎంపిపి గవదకట్ల వెంకటలక్ష్మమ్మ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ చేవూరి శ్రీదేవి తెలిపారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు సమావేశం నిర్వహిస్తారనీ,పంచాయతీ రాజ్ శాఖ పనులు,జలజీవన్ మిషన్ పనులు.వైద్యఆరోగ్య శాఖ,విద్యాశాఖ,ఉపాధిహామి,గృహ నిర్మాణ శాఖ,రెవిన్యూ కార్యక్రమాలు,నవరత్నాలు సంక్షేమ పథకాలు,అన్నిశాఖల పై సమీక్ష నిర్వహించడం జరుగుతుందనీ కావున మండలంలోని జెడ్పిటిసి సభ్యులు,ఎంపిటిసి సభ్యులు,సర్పంచ్ లు అన్ని శాఖల అధికారులు హాజరు కావాలనీ ఎంపిడిఓ చేవూరి శ్రీదేవి కొరారు.

## నియోజకవర్గంలో మాఫియాలు తప్ప.. అభివృద్ధిశూన్యం



**కోవూరు ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలో నాలుగు సంవత్సరాల పరిపాలనలో సర్వం మాఫియాలు తప్ప అభివృద్ధి శూన్యం కోవూరు టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి పేర్కున్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయితీ నేతాజి నగర్ గ్రామంలో శనివారం ప్రతి అడుగు ప్రజలకోసం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు కోవూరు నియోజకర్గంలో రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడం తధ్యమని దీమా వ్యక్తం చేశారు.ఇప్పటికే ప్రజలు అరాచక వైసిపి ప్రభుత్వం నుండి విముక్తి కావాలని కోరుకుంటున్నారని అన్నారు.ఎటు చూసినా నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటినా ఈ ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఇప్పటికైనా ప్రజలు అభివృద్ధి ఎవ్వరు చేశారో గుర్తించి రానున్న ఎన్నికలలో సహకరించాలని కోరారు.అనంతరం ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణి చేశారు.ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు మల్లారెడ్డి,పెంచలయ్య,నాగరాజు,బాలరవి, రమేష్‌యాదవ్, ఆదినారాయణ,జహంగిరి,వెంకట్,ఉయ్యూరు వేణు పెద్దసంఖ్యలో నాయకులు, కార్యకర్తలున్నారు.

## తలుపూరుపాడు వృద్ధురాలి హత్య కేసు చేదించిన పోలీసులు



**సంగం ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** సంగం మండలం తలుపూరుపాడు గ్రామంలో వృద్ధురాలి హత్యకేసును సంగం పోలీసులు ఎంతో చాకచక్యంగా చేదించారని డిఎస్‌పి కోటారెడ్డి ప్రశంసించారు. సంగం పోలీస్‌స్టేషన్‌లో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు బంగారు నగలు కోసం వృద్ధురాలు మస్తాన్‌బి గొంతు నులిమి చంపిది అన్సర్‌బాషా అని ఆయన తెలిపారు. ముద్దాయి అన్సర్‌బాషాని బుచ్చిరెడ్డిపాళెం బస్టాండ్ దగ్గర అదుపులో తీసుకున్నట్లు తెలిపారు. అలాగే అతని వద్ద ఎనిమిది సవర్లు బంగారు స్వాదీనం చేసుకున్నట్లు ఆయన చెప్పారు. ఆర్థిక ఇబ్బందులవల్ల పలు దొంగతనాలకు పాలుపడిన అన్సర్‌బాషా హత్యకేసు చేదించడంలో ప్రతిభ కనబరిచిన సిఐ రవినాయక్,ఎస్ఐ నాగార్జునరెడ్డిని,సిబ్బందిని ఆయన అభినందించారు.

## జగనన్న కాలనీల రిజిస్ట్రేషన్ ధృవపత్రాలు పంపిణీ



**బిట్రగుంట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** బోగోలు మండలం ముంగమూరు, బిట్రగుంట పంచాయతీలలో జగనన్న కాలనీల రిజిస్ట్రేషన్ ధృవపత్రాల్ని శనివారం ఇన్‌చార్జ్ తహశీల్దార్ జి.వెంకటేశ్వర్లు లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో జగనన్న కాలనీలకు సంబంధించి లబ్దిదారులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ సచివాలయాలలో పూర్తి చేసి అందజేయాల్సిందిగా ఆదేశించారు.

## కళాశాల విద్యార్థులచే శ్రమదానం



బిట్రగుంట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త బిట్రగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శనివారం నాగులవరం సచివాలయ పరిసర ప్రాంతాలలో శ్రమదానంతో పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఎన్ఎస్ఎస్ పివో వెంకట సుబ్బయ్య తెలిపారు.

## కావలి రూరల్ మండలంలో పల్లెకుపోదాం ప్రవాస్ కార్యక్రమంపై సమావేశం



**కావలి రూరల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం పల్లెకు పోదాం ప్రవాస్ కార్యక్రమంపై కావలి నమస్కార్ సమావేశ మందిరంలో శనివారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పల్లెకు పోదాం ప్రవాస్ కార్యక్రమంకు సంబంధించిన కార్యాచరణను చర్చించారు. ఈ సమావేశంలో బిజెపి నెల్లూరు పార్లమెంటు ఇన్‌చార్జ్ వెంకయ్యానాయుడు, కోకన్వీనర్ బ్రహ్మారెడ్డి, కావలి అసెంబ్లీ కన్వీనర్ సి.వి.సి.సత్యం, ప్రధాన కార్యదర్శులు జయకుమార్, తిరుపతి, మండల ప్రవాస్‌కు వెళ్ల మండల నాయకులు పాల్గొన్నారు.

## పేద మహిళకు కుట్టుమిషన్ అందజేసిన సంయుక్త సేవా సంస్థ



**కావలి రూరల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** కావలి పట్టణానికి చెందిన అమరా బాలసుబ్రమణ్యం మనుమడు, అమరా నాగనిమేష్, నాగ ఇంద్రజ దంపతుల కుమారుడు అమరా హరిరుద్రాంశ్ గుప్త పుట్టిన రోజు సంద ర్భంగా స్థానిక వెంగళరావునగ ర్‌లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో శనివారం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఆధ్వర్యంలో పేద మహిళ లక్ష్మికాంత స్వయం ఉపాధికి కుట్టుమిషన్ అందజేశారు. అనంతరం బుడమగుంట గిరిజన కాలనీలోని పేదలకు భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా యం.వి.ప్రసాదరావు మాట్లాడుతూ నేటి దాతల కుమారుడు అమరా హరిరుద్రాంశ్ గుప్త పుట్టిన రోజు సందర్భంగా ఎటువంటి ఆడంబరాలకు పోకుండా పేద మహిళ జీవనోపాధికి కుట్టుమిషన్ అందజేయడం అభినందనీయమన్నారు. అంతేకాకుండా పేదల ఆకలి తీర్చి మానవత్వం చాటుకోవడం జరిగిం దన్నారు. ఈ సందర్భంగా దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. మొదటి పుట్టిన రోజు జరుపుకుంటున్న అమరా హరిరుద్రాంశ్ గుప్తకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పుట్టా దంపతుల్ని సన్మానించిన కార్మికులు



**బుచ్చి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, పుట్టా లక్ష్మీ కాంతమ్మలను కార్మికులు శాలువకప్పి- పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా పుట్టా సుబ్రమణ్యంనాయుడు మాట్లాడుతు తన పదవి కాలం పూర్తి అయిపోయిందని కాని నా కుటుంబం ఎల్లవేళలా అమ్మవారి సేవలోనే ఉంటామని చెప్పారు. నాపూర్వ జన్మశుక్రతంతో శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానం చైర్మన్‌గా రెండు సార్లు స్వామి అమ్మవార్ల సేవ చేసుకునే బాగ్యం లభించిందని అన్నారు. కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సహకారంతో దాతల దాతృత్వంతో ఆలయాన్ని చలా వరకు అభివృద్ధి చేశానని అన్నారు. ఇంకా చేయాల్సి వుందని మా తరువాత వచ్చే పాలక మండలి మిగిలిన పనులు పూర్తి చేస్తారని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆలయంలో అర్చకులు, సిబ్బంది, తమపైన చూపిస్తున్న అభిమానం ఎప్పటికి మరవలేమని అన్నారు. స్వామి అమ్మవార్ల సేవకే అంకితమౌతామని అన్నారు

## ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిని కలిసిన మెప్మా సిబ్బంది



**కావలి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతా ప్‌కుమార్‌రెడ్డిని మెప్మా సిబ్బంది ఘనంగా సత్కరించారు. శనివారం ఎమ్మెల్యే నివాసానికి మెప్మా సిబ్బంది వెళ్లారు. ఎమ్మెల్యేను దుశ్సాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేశారు. అనం తరం ఆయన వారితో ముచ్చటించారు.

## కోనలో వైభవంగా శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం



**పెంచలకోన(రాపూరు), ఫిబ్రవరి3పభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృ సింహ స్వామి వారి కళ్యాణోత్సవం శనివారం పెంచలకోనలోని స్వామి వారి ఆస్థానమండపంలో వైభవంగా నిర్వహించారు. ఇందులో బాగంగా తెల్లవా రుజామునస్వామి వారి మూలమూర్తికి అభిషేకం, పూలాంగి సేవ, గోపూజ నిర్వహించారు. ఉదయం 10 గంటలకు స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారిని ఉభయదేవేరులతో కలసి శోబాయమానంగా ఆలంకరింప చేసిన తదుపరివేదపండితులు వేదమంత్రోచ్ఛరణల మద్య స్వామి అమ్మవార్ల కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రంస్వామి, అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి ఉత్సవం నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణమండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని, స్వామి, అమ్మవార్లకళ్యాణోత్సవాన్ని తిలకించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన వసతి ఏర్పాట్లను ఇన్‌చార్జ్ ఇఒ కె. జనార్ధన్ రెడ్డి, ఇతర సిబ్బంది పర్యవేక్షించగా, స్వామి వారి పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి తదితరులు భక్తి శ్రద్దలతో నిర్వహించారు.

## నేడు రాపూరు మండల సర్వసభ్య సమావేశం



**రాపూరు, ఫిబ్రవరి3ప్రభాతవార్త** రాపూరు మండల సర్వసభ్య సమావేశం ఆదివారం ఉదయం నిర్వహించనున్నట్లు రాపూరు యంపీడీఓసి. గంగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజాపరిషత్ ఆధ్యక్షురాలు కుమ్మరిగుంట ప్రసన్న ఆధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశంలో మండలంలో వివిధ అభివృద్ధి పనులపై చర్చించడంతో పాటు, మండలంలో వున్నసమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికిమండలంలోని అన్ని శాఖల అధికారులు వారి నివేదికలతో హాజరు కావాల న్నారు. మండలంలోని అందరూ యంపీటీసిసభ్యులు, అన్ని గ్రామ పంచాయితీల సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

## మెగా డిఎస్సీ కాదు దగా డిఎస్సీ



**నెల్లూరు ఫిబ్రవరి 3, ప్రభాతవార్త-వైద్యం** జగన్ విడుదల చేసింది మెగా డిఎస్సీ కాదని, అది నిరుద్యోగ యువతను మోసంచేసే దగా డిఎస్సీ అని తెలుగుదేశం పార్టీ నాయకుడు నూకరాజు మదన్‌కుమార్‌రెడ్డి విమర్శించాడు. శనివారం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో మదన్‌కుమార్ విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 50,892 ఖాళీలు ఉంటే కేవలం 6,100 పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగుల్ని దగా చేయడమేనని మదన్ మండిపడ్డారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి వంచనలకు పాల్పడుతున్నాడని ఆయన ఆరోపించాడు. నిరుద్యోగ యువతను తప్పుదోవ పట్టించేందుకే, ఈ పోస్టుల నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందన్నారు. ప్రతి ఏడాది జనవరి 1న జాబ్ క్యాలెండర్‌ని విడుదల చేస్తానని చెప్పిన జగన్, ఇప్పటివరకు ఎన్నిసార్లు జాబ్ క్యాలెండర్‌ని విడుదల చేశాడో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశాడు. రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక సుమారు 1745మంది బలవన్మరణాలకు పాల్పడ్డారన్నాడు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఇంటర్ పరీక్షలను వాయిదా వేసిన ఘనుడు ఏవరైనా ఉన్నాడంటే, దేశంలో ఆంధ్రా సీఎం జగన్‌నేనని వివరించాడు. విద్యార్థుల జీవితాలతో జగన్ చెలగాటమాడుతున్నాడని రానున్న ఎన్నికల్లో యువత, నిరుద్యోగ యువత టీడీపీకి ఓటువేసి, జగన్‌ని ఇంటికి పంపించాలన్నాడు. గీతాకృష్ణ, శ్రీకు మార్, రుపక్‌పరదేశీ, మణికంఠ, ఉన్నం మహేష్, ప్రసాద్, తరుణ్‌రెడ్డి, అఖిల్, సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భూహక్కు చట్టాన్ని రద్దుచేయాలి



**నెల్లూరు ఫిబ్రవరి 3, ప్రభాతవార్త-వైద్యం** లోపభూయిష్టమైన భూహక్కు చట్టాన్ని రద్దుచేయాలని తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి డిమాండ్ చేశాడు. శనివారం నగరంలోని డాక్టర్ జివికె మెమోరియల్ ఆసుపత్రి కాన్ఫరెన్స్‌హాలులో న్యాయవాద ఉద్యమ కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో చేర్ల పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ చట్టాన్ని రద్దుచేయకపోతే విశాఖలో ఎలాగైతే ఒక ప్రభుత్వ ఉద్యోగి అయిన తాహశీల్దార్ హత్యగావించబడ్డాడో, అలాంటి దారుణాలను అనేక చూడాల్సి వస్తుందన్నాడు. వైసీపీ తెచ్చిన భూహక్కుల చట్టంవలన సర్వాధికారాలు అధికారుల చేతిలో ఉంటాయని, అందువలన ప్రజల ఆసప్తులకు రక్షణ ఉండదన్నాడు. భూముల విలువలు పెరిగేకొద్దీ భూవివాదాలు కూడా పెరుగుతాయన్నాడు. ఈ తరుణంలో భూయజమానులు న్యాయస్థానాలకు వెళ్ళే అవకాశం లేకుండా చేసి, అధికారులకే సర్వాధికారాలు ఇస్తూ రాష్ట్రప్రభుత్వం భూహక్కుల చట్టం తీసుకురావడం దారుణంమన్నాడు. న్యాయస్థాన పరిధి నుంచి అధికారులచేతికి తీసుకురావడం సరికాదని, న్యాయవాదులు చేస్తున్న ఉద్యమానికి ఆయన మద్దతు తెలిపాడు. టీడీపీ అధికారంలోకి వస్తానే ఆచట్టాన్ని రద్దుచేస్తానని చంద్రబాబు కూడా స్పష్టం చేయడం జరిగిందన్నారు.

## తహశీల్దార్ రమణయ్య హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం



**వరికుంటపాడు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** విశాఖ జిల్లాలో తహశీల్దార్ సనపల రమణయ్య ను దారుణంగా హత్య చేసిన నిందితులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలనీ శనివారం తహశీల్దార్ కార్యాలయం లో భోజన విరామ సమయంలో నల్లరిబ్బన్లు ధరించి సంతాపాన్ని తెలిపారు. డిప్యూటి తహశీల్దార్ సర్కారెడ్డి, ఆర్ఐ సాయికిరణ్ ఆధ్వర్యంలో సిబ్బంది నల్లరిబ్బన్లు ధరించి ప్రగాడ సంతాపాన్ని తెలిపి, నిందితులను కఠినంగా శిక్షించాలనీ డిమాండ్ చేశారు. హత్యకు గురైన తహశీల్దార్ రమణయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలనీ కోరారు. ఈ కార్యక్రమములో సీనియర్ సహాయకురాలు రమాదేవి విఆర్ఓలు చెన్నకేశవులు, నారాయణ, కేశవమూర్తి, మురళి, కార్యాలయ సిబ్బంది తదితరు, విఆర్ఎ లు పాల్గొన్నారు.

## కావ్య కృష్ణారెడ్డిని కలిసిన జబర్దస్త్ నటుడు శాంతిస్వరూప్



**కావలి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** కావ్య ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, పారిశ్రామికవేత్త, టిడిపి నేత దగుమాటి వెంకట కృష్ణారెడ్డిని జబర్దస్త్ నటుడు శాంతిస్వరూప్ కలిశారు. శనివారం కావలి ముసునూరులోని కృష్ణారెడ్డి నివాసానికి ఆయన వెళ్లారు. కృష్ణారెడ్డిని దుశ్సాలువాతో సత్కరించి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్బంగా నటుడు శాంతిస్వరూప్ మాట్లాడారు. కృష్ణారెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతైనా ప్రశంసనీయమన్నారు. కావలి ఎమ్మెల్యేగా విజయం సాధించి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కావలి అభివృద్ధికి కృషి చేయాలని మా సంపూర్ణ మద్దతు వుంటుందని స్వరూప్ హామీ ఇచ్చారు. అనంతరం కృష్ణారెడ్డితో కొంతసేపు ముచ్చటించారు.

## చిన్న వయసులో ఆడపిల్లలకు వివాహాలు జరిపితే అనారోగ్య సమస్యలు



**కావలి రూరల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** అతి చిన్న వయసులో ఆడపిల్లలకు బలవంతపు వివాహాలు జరిపించడం వల్ల అనారోగ్య సమస్యలకు లోనై శారీరకంగా, మానసికంగా ఎన్నో ఇబ్బందులు పడతారని పలువురు వక్తలు తెలిపారు. కావలి సమీపంలోని ముసునూరు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో శనివారం ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ ఖాదర్‌బి ఆధ్వర్యంలో విద్య యొక్క ప్రాముఖ్యత, బాల్య వివాహాలు మీద తల్లిదండ్రుల పాత్ర, గుడ్‌టచ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ శ్యాంప్రసాద్, విశ్రాంత ఉపతహశీల్దార్ మొగల్ సిరాజ్ బేగ్‌లు మాట్లాడారు. 18 సంవత్సరాలు పూర్తయ్యేంత వరకు వివాహాలు చేయరాదన్నారు. విద్య ద్వారానే ఉజ్వల భవిష్యత్ వుంటుందన్నారు. ప్రిన్సిపాల్ సుజాత, ప్రియదర్శిని మహిళా మండలి ఖాదర్‌బిలు మాట్లాడుతూ పిల్లలను బాగా చదివించి ఉన్నత స్థాయికి తీసుకురావాలన్నారు. గుడ్‌టచ్, బ్యాడ్ టచ్‌ల మీద అవగాహన పెంచుకోవాలన్నారు. మీ కుటుంబ సభ్యులు తప్ప బయట వారు ఎవరైనా ఆడపిల్లల మీద చేయి వేసినా, అసభ్యంగా మాట్లాడినా తల్లిదండ్రులకు కానీ పాఠశాలలోని ఉపాధ్యాయులకు చెప్పాలన్నారు. వారిని గట్టిగా మందలించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షులు ఖాదర్‌బాషా, నెల్లూరు జిల్లా బాలకార్మిక వ్యతిరేక సంస్థ కన్వీనర్ మహ్మద్ అబ్దుల్ అలీం, విశ్రాంత అధ్యాపకులు యం.వి.ప్రసాదరావులు మాట్లాడుతూ 18 సంవత్సరాలు పూర్తి కాకుండానే వివాహాలు చేస్తే పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాగో సంస్థ షేక్ జమీర్, టైమ్ టు హెల్ప్ రమేష్, గుడ్‌మెన్ బ్రహ్మయ్య, ఆశ్రమ పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన కావ్య కృష్ణారెడ్డి



**కావలి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** కావ్య ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, పారిశ్రామికవేత్త, తెలుగుదేశం పార్టీ నాయకులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి వైద్యశాలలో చికిత్స పొందుతున్న పలు వురిని పరామర్శించారు. శనివారం కావలి పట్టణంలోని డాక్టర్ రామస్వామి సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలో చికిత్స పొందుతున్న మైనంపాటి యేసురత్నంను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. త్వంగా కోలుకోవాలని కోరారు. అలాగే ఇదే వైద్యశాలలో చికిత్స పొందుతున్న బోగోలు మండలం అలిచెర్లబంగారుపాళెంకు చెందిన బసవంగారి లక్ష్మయ్యను కృష్ణారెడ్డి పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇదే వైద్యశాలలో చికిత్స పొందుతున్న బోగోలు మండలం తాటిచెట్లపాళెంకు చెందిన కొండూరు చిట్టిబాబును పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అలాగే జలదంకి మండలం అన్నవరం గ్రామానికి చెందిన పత్తి శ్రీనివాసులును పరామర్శించారు. ఆయన కుమారుడుతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ రామస్వామితో మాట్లాడారు. చికిత్స పొందుతున్న ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని కృష్ణారెడ్డి కోరారు.

## ఘనంగా డాక్టర్ రామస్వామి జన్మదిన వేడుకలు



**కావలి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని డాక్టర్ మంచికంటి రామస్వామి సూపర్ స్పెషాలిటీ వైద్యశాల చైర్మన్ డాక్టర్ రామస్వామి జన్మదిన వేడుకలు శనివారం వైద్యశాలలో ఘనంగా జరిగాయి. కావ్య ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, పారిశ్రామికవేత్త, తెలుగుదేశం పార్టీ నాయకులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి వైద్య శాలకు వెళ్లి డాక్టర్‌ను సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పట్టణంలోని పలు రంగాల ప్రము ఖులు, పలు పార్టీల నేతలు, వైద్యులు, వ్యాపారస్తులు, స్వచ్ఛంద సంస్థల బాధ్యులు, వైద్యశాల సిబ్బంది తదితరులు డాక్టర్ రామస్వామిని దుశ్సాలువాలతో, పూలమాలలతో, పూలబొకెలతో ముంచెత్తి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ రామస్వామి జన్మదిన వేడుకల సందర్బంగా వైద్యశాల ఆవరణం అభి మానులతో కిక్కిరిసిపోయింది.

## ఆడుదాం ఆంధ్రా పోటీల విజేతలకు బహుమతులు అందజేత



**వరికుంటపాడు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మంచి సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా పోటీలు విజయవంతం అయ్యాయని, అందులో భాగంగా ఉదయగిరి నియోజకవర్గంలో వైకాపా సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఆయన తనయుడు మేకపాటి అభినవ్ రెడ్డి లు తమ సొంత నిధులతో మండల స్థాయి లో విజయం సాధించిన వారికి బహుమతులు అంద జేశారు. అందులో భాగంగా శనివారం మండల కేంద్రంలో మండల స్థాయిలో విజయం సాధించిన విజేతలకు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమములో ఎంపిడిఓ చేవూరి శ్రీదేవి, మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీఅహ్మద్, సొసైటి అధ్యక్షుడు గుంటుపల్లి రామాంజనేయులు, మండల కన్వీనర్ మండలపు తిరుపతినాయుడు, సీనియర్ నాయకులు బాదం నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శనగపంటలో తుప్పు తెగులు పై అప్రమత్తంగా ఉండండి



**వరికుంటపాడు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** సాగులో ఉన్న శనగ పంటలో వ్యాప్తి చెందుతున్న తుప్పు తెగులు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలనీ మండల వ్యవసాయాధికారి రవికుమార్ అన్నారు. శనివారం మండలకేంద్రంలో సాగులో ఉన్న శనగ పంటను పరిశీలించి రైతులకు పలు సలహాలే సూచనలు అంద జేశారు. పగటిపూట అధిక ఉష్ణోగ్రతలు మరియు రాత్రివేళలో చలి ఉండడంతో పంటకు వేగంగా తుప్పు తెగులు వ్యాప్తి చెందుతుందని, ఈ తెగులు వస్తే మొక్కలు ఎండిపోతాయనీ అన్నారు. ఈ తెగులును ప్రధమ దశలోనే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాన్నారు. లక్షణాలు గుర్తించిన వెంటనే ఎకరాకు హెక్సాకొనజోల్ 400 మి.లీ లేదా నాటివో 160 గ్రా. మందులను వారం వ్యవధిలో రెండుసార్లు పంటపై నీటితో కలిపి పిచికారి చేసుకోవాలనీ రైతులకు ఆయన సూచించారు. విఎఎ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి బాలికల కాలేజి హాస్టల్ కి అద్దెభవనం

**బుచ్చి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని బిసి కళాశాల వసతిగృహం ప్రస్తుతం ఉన్న భవనం చాలనందున మరొక భవనంలోకి మారుస్తున్నట్లు ఎబిసి డబ్ల్యూ శ్రీదేవి తెలిపారు. బుచి ్చరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో అన్ని కాలేజిలకు సమీపంలో అన్ని వసతులు ఉన్న అద్దె భవనం కోసం అన్వేషిస్తున్నట్లు ఆమె తెలిపారు. భవనం అద్దెకు ఇచ్చేవారు కళాశాల సంక్షేమాధికారిణిని కలవాలని ఆమె కోరారు. ప్రస్తుతం వున కళాశాల భవనం కాలేజిలకు చాలా దూరం అయినందున కూడ భవనం మారుస్తున్నట్లు ఆమె తెలిపారు.

## కొండబిట్రగుంటలో శ్రీ ప్రసన్నుడికి ప్రత్యేక పూజలు



**బిట్రగుంట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వ రస్వామి దేవస్థానంలో శనివారం శ్రీ ప్రసన్న వెంకటేశ్వ రస్వామికి, అమ్మవార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. దేవస్థానంలో అన్నదానం, ఊంజల్ సేవ, సహస్ర దీపాలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఇవో అరవ రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి.

## పేద ప్రజల అభ్యున్నతికి ముఖ్యమంత్రి జగన్ కృషి




**వరికుంటపాడు ఫిబ్రవరి 3,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదవాని అభ్యున్నతికి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారనీ వైకాపా ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో జరిగిన వైఎస్ఆర్ ఆసరా 4 వ విడత సంబరాల్లో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా ఆయనకు నాయకులు,పొదుపు మహిళలు ఘన స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పాలనలో అవినీతి కి,అక్రమాలకు తావు లేకుండా పాలన సాగిస్తున్నారనీ అన్నారు. ఇచ్చిన ప్రతి హామిని నేరవేర్చిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. అమ్మవడి, ఆరోగ్య శ్రీ ,వైఎస్ఆర్ ఆసరా, నాడు నేడు, సచివాలయ వ్యవస్థ, ఫించన్లు పెంపు వంటి సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందిస్తున్నామనీ అన్నారు. జగనన్న పాలనలో రాజన్న కలలు కన్న పాలన సాగుతుందని కొనియాడారు. వైఎస్ఆర్ ఆసరా ద్వారా ఎంతో మంది అక్కాచెల్లెమ్మల కళ్ళల్లో ఆనందం నింపారనీ, సుమారు 25 వేల కోట్ల రూపాయలను మాఫీ చేసి ప్రతి ఆడబిడ్డకు జగనన్న అండగా నిలిచారన్నారు. చంద్రబాబునాయుడు గత ఎన్నికల సమయంలో ఆరువందల అబద్దాలు చెప్పి ఒక్క హామిని నేరవేర్చకుండా ఇప్పుడు మళ్ళీ ఎన్నోన్నో బూటకపు మాటలు చెప్పన్నారనీ అవేవి ఎవ్వరు నమ్మవద్దని వారికి ప్రజలు తగిన బుద్ది చెప్పాలన్నారు. రానున్న ఎన్నికల్లో తిరిగి జగనన్నను ముఖ్యమంత్రిగా, ఉదయగిరి లో తనను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని గెలిపించాలనీ కోరారు. అనంతరం పొదుపు మహిళలకు ఆసరా చెక్కులను పంపిణీ చేశారు. అలాగే కేకు ను కట్ చేసి మహిళలకు, వివిఎలకు తినిపించి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి మహిళలు పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమములో మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీఅహ్మద్, సర్పంచ్ కొండెపోగు దిలీప్‌కుమార్, సొసైటి అధ్యక్షుడు గుంటుపల్లి రామాంజనేయులు, వైకాపా మండల కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు, కో ఆప్షన్ సభ్యులు షేక్ జిలానీ భాష, ఎంపిడిఓ చేవూరి శ్రీదేవి ,ఏరియా కో ఆర్డినేటర్ శేషారెడ్డి, ఎపియం వైనారాత్, వైకాపా దుత్తలూరు మండల కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, జిల్లా ఈసి మెంబర్ దొంతిరెడ్డి జయసింహారెడ్డి, మండల నేతలు జక్కం శ్రీనివాసులురెడ్డి, బాదం నారాయణరెడ్డి, పోలుబోయిన మల్లికార్జున, యర్రా ఓబయ్య, బొల్లామురళి, కొండమ్మ, సరోజనమ్మ ,రాయవరపు మధుసూధన్‌రావు, చెన్నారాయుడు, చెన్నకేశవులు, తొడెందుల నరసింహారావు, తాతపూడి మోహన్, బంగారుబాబు, కుందూరు కొండయ్య, నరసింహారెడ్డి, సర్పంచ్‌లు ప్రభాకర్‌రెడ్డి, మౌలాలి, ప్రతాప్‌రెడ్డి, సుబ్బారెడ్డి, నాగరాజు వివిధ గ్రామాల పొదుపు మహిళలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పంట నమోదును పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారిణి సత్యవాణి



**అల్లూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని నార్తుమోపూరు, అల్లూరు నందు పంట నమోదు కార్యక్రమంలో భాగంగా జరిగిన కార్యక్రమంలో శనివారం జిల్లా వ్యవసాయాధికారిణి సత్యవాణి పాల్గొన్నారు. అల్లూరు మండలంలో 22 వేల ఎకరాలలో అధికారికంగా వరిసాగు చేస్తుండగా పంట నమోదు కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యవసాయాధికారిణి సత్యవాణి రైతులతో మాట్లాడారు. రబీ సీజన్‌లో సుమారు పది వేల ఎకరాలలో వ్యవసాయ సిబ్బంది పంట నమోదును పూర్తి చేశారన్నారు. పంట నమోదు చేసుకోవడం వల్ల రైతులు వ్యవసాయ రుణాలు, పంటల బీమా, ధాన్యం కొనుగోలు వంటివి అర్హత సాధిస్తారని తెలిపారు. ఫిబ్రవరి 15వ తేదిలోగా పంట నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని మండల వ్యవసాయ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారులు, కావలి డివిజన్ అధికారి నాగరాజు, అల్లూరు మండల ఇన్‌చార్జ్ వ్యవసాయాధికారి విజయ్‌భాస్కర్, ఆదర్శ రైతులు కనుపూరు నాగేశ్వరరావు, విజయ్‌కుమార్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## నారాయణలో అరుదైన ప్లాస్టిక్ సర్జరి




**నెల్లూరు జనవరి 3, ప్రభాతవార్త-వైద్యం** రంపం మిషన్ ప్రమాదంలో తీవ్రగాయాలై రక్తనాళాలు, నరాలు తెగిపోయిన రోగికి అరుదైన, అత్యవసరమైన ప్లాస్టిక్ సర్జరిని విజయవంతంగా నిర్వహించామని నారాయణ ఆసుపత్రి ప్లాస్టిక్ సర్జరి విభాగాధిపతి డాక్టర్ శ్రీలక్ష్మి తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను రోగితో కలిసి శనివారం ఆ ఆసుపత్రిలో వెల్లడించారు. నగరానికి చెందిన 28ఏళ్ళ మహేష్‌రెడ్డి ఓ భవన నిర్మాణం వద్ద రంపపు మిషన్ ప్రమాదానికి గురైనాడన్నారు. అతని ఎడమ చేతికి, ఎడమ కాలికి తీవ్రగాయాలై రక్తనాళాలు, నరాలు తెగి, తమ ఆసుపత్రికి వైద్యంకోసం వచ్చారన్నారు. పరిశీలించి అత్యవసర ప్లాస్టిక్ సర్జరి చేయాలని నిర్ధారించామన్నారు. సర్జరి నిర్వహించి రోగికి తెగిపోయిన ఆ రక్తనాళాలను, నరాలను తిరిగి అతికించామన్నారు. ప్రస్తుతం రక్తసరఫరా యధావిధిగా జరుగుతుందని తెలిపారు. చెన్నై, హైదరాబాదు లాంటి మెట్రోపాలిటన్ నగరాల్లో జరిగే లాంటి అరుదైన సేవలను నారాయణలో కూడా అందిస్తున్నామన్నారు. ఇక్కడ అధునాతన ల్యాబ్, ఆపరేషన్ థియేటర్‌లాంటి వసతులు ఉన్నందువల్ల నాణ్యమైన వైద్యసేవలను అందిస్తున్నామన్నారు. శస్త్రచికిత్స ను విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ శ్రీలక్ష్మి బృందాన్ని ఆ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రభావతి, డాక్టర్ రవీంద్రరెడ్డి, ఏజీఎం చంద్రశేఖర్‌రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

## డిజిటల్ మిషన్ సభ్యుడిగా సివి సుబ్రహ్మణ్యం



**నెల్లూరు ఫిబ్రవరి 3, ప్రభాతవార్త-వైద్యం** ప్రముఖ వైద్యుడు డాక్టర్ సివి సుబ్రహ్మణ్యాన్ని ఆయుష్మాన్ భారత్‌లో డిజిటల్ మిషన్‌సభ్యుడిగా కేంద్ర ఆరోగ్యశా ఖామంత్రి నియమించినట్లు ఆయనకు ఉత్తర్వులు శనివారం అందాయి. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు ఒక కమిటీని కేంద్రం ఏర్పాటుచేసిందని, ఆ కమిటీలో నన్ను సభ్యుడిగా నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నాడు. ఈ కమిటీకి చైర్మన్‌గా కేంద్ర ఆరోగ్యశాఖామంత్రి ఉంటాడని సుబ్రహ్మణ్యం తెలిపాడు. మన రాష్ట్రం నుంచి ఈ కమిటీలో ఇద్దరకి మాత్రమే చోటుదక్కిందన్నాడు. ప్రస్తుతం ఆర్ఎస్ఎస్ సభ్యుడిగా, జయభారత్ ఆసుపత్రి కమిటీ సభ్యుడిగా పనిచేస్తున్నానని చెప్పాడు. నన్ను నమ్మి నాపై నా నియామకానికి సహకరించిన పెద్దలకు, కేంద్రమంత్రికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నానన్నాడు.

## కబ్జా చేశానని నిరూపిస్తే నా ఆస్తి అనాధాశ్రమానికి రాసిస్తా



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 3 ,ప్రభాతవార్త** కావలి నియోజకవర్గంలో గడపగడపకు తిరుగుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుకు వెళ్తున్న తనపై కావాలనే ఎల్లో మీడియా అవినీతి బురద చల్లుతుందని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి అన్నారు. నెల్లూరులోని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను ప్రభుత్వ స్థలాలు కబ్జా, పంట కాలువలు అన్యాక్రాంతం చేస్తున్నానంటూ ఎల్లో మీడియా అసత్య ప్రచారాలు చేస్తుందంటూ మండిపడ్డారు. తనపై తన కుమారుడిపై అవినీతి బురద జల్లాలని ఇలాంటి విష ప్రచారం చేస్తున్నారంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్థలాన్ని లేఅవుట్‌గా మార్చుతున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమని దానికి అందరూ తన ఆస్తి మొత్తం అనాథ శరణాలయానికి రాసిస్తానన్నారు. దమ్ముంటే నిరూపించాలని సవాల్ విసిరారు.

## రైతులను కన్నీళ్ళు పెట్టిస్తున్న మంత్రి కాకాణి



**పొదలకూరు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** సొంతమండలం రైతులను కన్నీళ్ళు పెట్టి స్తున్న మంత్రి కాకాణి అని పొదలకూరు పట్టణ టిడిపి నాయకులు శనివారం స్థానిక ఇరిగేషన్ కార్యాలయాన్ని ముట్టడించి ఇరిగేషన్ అధికారులకు శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతు 2 రోజులలో వరి సాగుకు నీరు ఇవ్వకుంటే మండంలోని రైతులతో కలిసి ఇరిగేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని టిడిపి మండలాధ్యక్షులు తలచిరు మస్తాన్‌బాబు పట్టణాధ్యక్షులు బొద్దులూరు మల్లికార్జునాయుడు రైతు సంఘం నాయకులు కోదూరు బాస్కర్‌రెడ్డి, హెచ్చరించారు. పట్టణంలోని ఇరిగేషన్ కార్యాలయాన్ని రైతులతో కలిసి ముట్టడించి ఆందోళన చేపట్టారు. అనంతరం నీటి పారుదలశాఖ మరియు ఇరిగేషన్ అధికారులు కలిసి ఏఇఇ వేణుగోపాల్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఆయనతో మాట్లాడుతు మంత్రి కాకాణి సొంత మండలానికి కూడా మొదటి పంట వరిని పండించేందుకు సకాలంలో నీరు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెట్టి కన్నీళ్ళు పెట్టిస్తున్నాడని వారు ఆరోపించారు. సుమారు 12 వేల ఏకరాలను మండలంలో బీడిపెట్టించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆరోపించారు. ఇటీవల కురిసిన వర్షపు నీటితోనే కొంత మంది రైతులు పంట వేసుకున్నారని ప్రస్తుతం చెరువులు కాలువలు నీరు అడుగంటడంతో పరిస్థితి దారుణంగా తయారు అయిందని వారు విమర్శించారు. కండలేరు డ్యామ్‌లో నీరు ఉన్నా కూడా కాలువలకు వదలడం లేదని వారు ఆరోపించారు. అప్పుసొప్పు చేసి పెట్టుబడి పెట్టిన రైతులు నీరు అందక సతమతమౌతున్నారని చెప్పారు. పులికల్లు, మొగుళ్ళూరు, కనుపర్తి, ఆర్‌వైపాళెం ,నరసింహకం డ్రిక ,చిట్టేపల్లి, అయ్యగారిపాళెం, రత్నగిరి, తోడేరు మరుపూరు ,చాటగుట్ల, బిరదవోలు, పార్లపల్లి రైతులను ఆదుకోవాలని కోరారు. రెండు రోజులలో సోమశిల దక్షణ కాలువకు అదే విధంగా కండలేరు ఎడమగట్టు కాలువకు నీరు విడుదల చేయకుంటే నీటి పారుదల శాఖ కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కోవూరు ఒక్కయ్యనాయుడు, అత్యం సుధాకర్‌రెడ్డి, పల్లా రపు కృష్ణాయాదవ్, వెన్నపూస రాజశేఖర్, వెంపులూరు రామకృష్ణా, రవీంద్రనాయుడు, కండె సురే ష్, మల్లినేని వెంకటేశ్వర్లునాయుడు, అలుపూరు శ్రీనివాసులు, దేవినేని సుబ్బానాయుడు, కర్రిఆవుల నారప నాయుడు, బిల్లు సుందరయ్య, దేగా హరినారాయణ, ఆశీర్వదం, ఖాదర్‌బాషా, చిన్న రాజేష్, వెంకటేశ్వర్లు రెడ్డి, పెంచలయ్య, ఆనంద ఓబుల్‌రెడ్డి, నాగభూషణం, ప్రభాకర్, బెల్లంకొండ మస్తాన్ నాయు డు, మో హన్‌నాయుడు, పొదలకూరు మండలం తెలుగుదేశం నాయకులు పాల్గోన్నారు.

## ఎమ్మేల్యే ప్రసన్నను కలసిన కోవూరు యంపీడీఓ



**కోవూరు, ఫిబ్రవరి 3ప్రభాతవార్త** కోవూరు యంపీడీఓగా భాద్యతలు స్వీకరించిన బి.రామాంజనేయులు శనివారం కోవూరు ఎమ్మేల్యే నల్లపురెడ్డిప్రసన్న కుమార్ రెడ్డిని కలసి పూలమొక్కతో అభినందించారు. అనంతరం ఆయన రాష్ట్ర వ్యవసాయ సలహమండలిసభ్యులు నిరంజన్ బాబు రెడ్డి, కోవూరు ఏయంసీ చైర్మన్ రాధాకృష్ణా రెడ్డిలను కలసి వారిని కూడా ప్రత్యేకంగా అభినందించారు.

## జిల్లా స్దాయిలో చాలంజ్ టెస్టులో లుంబిని విద్యార్దులు ప్రతిభ




చేజర్ల ఫిబ్రవరి 3 ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ ప్రవేటు యునైటెడ్ స్కూల్స్ మేనేజమెంట్ అసోసియేషన్ ఆద్వర్యంలో జిల్లా స్దాయిలో పదోతరగతి విద్యార్దులకు శనివారం నిర్వహించిన ఎంఎం పిస్ఇ ట్యాలెంట్ టెస్టులో లుంబిని విద్యార్దులు ప్రతి భ కనబరచారు. ఈ సందర్బంగా చేజర్లలో ఉన్న లుంబిని విద్యార్దులు జి.కుమార్ కృష్ణా ద్వితీయస్దానం, కె కృష్ణ కౌశిక్ తృతీయ స్దానాన్ని సాధించారని పాఠశాల కరస్పాండెంట్ డి రమేష్ తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు మా పాఠశాల విద్యార్దులు నియోజకవర్గ స్దాయి ,జిల్లా స్దాయిలో ప్రతిభ కనబరచడంతో చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే పాఠశాలలో ఉత్తమ విద్యను అందించినటువంటిఉపాధ్యాయని ఉపాధ్యాయులను అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గోన్నారు.

## మార్గం సుగమం



**కందుకూరు, ఫిబ్రవరి3, ప్రభాతవార్త** గత కొద్ది రోజులుగా వైసీపీ, టిడిపి కందుకూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసిన అభ్యర్ధిత్వంపై అధిష్టానం నాన్పుడి దోరణితో వచ్చిన ప్రధాన పార్టీలు నేడు ఒక క్లారిటీకి వచ్చాయి .వైరి పక్షాల్లో నిన్నటిదాకా అనేకపేర్లు వినిపించినా రోజుకోక అభ్యర్ధి పేర్లు ప్రచారంలోకి రావడంతో ప్రధానపార్టీల నేతల్లో అలజడి, కార్యకర్తల్లో నిరుత్సా హం ఏర్పడింది. అయితే గత రెండు రోజులుగా జరుగుతున్న పరిణామాలు వైసీపీ, టిడిపి నేతలు ఊపిరి పీల్చుకున్నారు. ఇక్కడి నుండి పోటీ చేయదలుచుకున్న అభ్యర్ధులకు రాష్ట్ర ప్రధాన పార్టీల అధిష్టానం పోటీకి సిద్ధం కావాలంటూ వర్తమానం పంపింది. శనివారం మాజీమంత్రి, ప్రస్తుత శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డికి మళ్లీ పోటీ చేయాలని అదిష్టానం ఆ పార్టీ నేతలతో సమాచారం పంపినట్లు ప్రచారం జరిగింది. సీనియర్ శాసనభ్యుడు మాజీమంత్రి కావడంతో ఆయన కందుకూరులో గెలిచిన ఈ 5ఏళ్ల కాలంలో వివాదాల జోలికి పోకుండా ఆయన పాలన సాగించారు. అయితే వైసీపీ అదిష్టానం ఆయనను మార్చడానికి ప్రయత్నం ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా ఆయనను ఇక్కడి నుండి తప్పించి కనిగిరి శాసనసభ్యుడు బుర్రా మధుసూధన్‌ను ఇక్కడి నుండి పోటీకి నిలపాలని భావించారు. ఇందుకోసం పలుదఫాలు చర్చలు జరిపారు. అయితే బుర్రా మధుసూధన్ కందుకూరు రావడానికి అంగీకరించలేదు. కొద్దిరోజుల వ్యవధి ఆయనకు ఇచ్చారు. ఆయన శనివారం కందుకూరు నుండి ఆయన పోటీ చేయడం లేదని, వ్యాపారాలు చూసుకుంటానని అధిష్టానానికి స్పష్టత ఇచ్చారు. దీంతో మళ్లీ మహీధర్‌రెడ్డి అభిమానుల్లో ఆశలు చిగురించాయి. మహీధర్‌రెడ్డి ఇక్కడి నుండి పోటీ చేయడానికి సుముఖత ఉండటంతో రెండురోజుల క్రితం మూడు జిల్లాల పరిశీలకుడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మహీధర్‌రెడ్డితో మంతనాలు జరిపారు. అయితే ఆయనను కావలి వెళ్తే బాగుంటుందని చెవిరెడ్డి కోరవడంతో మహీధర్‌రెడ్డి సున్నితంగా తిరస్కరించారు. మరోవైపు బుర్రా మధుసూదన్ తాను పోటీ చేయడంలేదని స్పష్టత ఇవ్వడంతో మహీధర్‌రెడ్డినే ఇక్కడి నుండి పోటీ చేయడానికి అదిష్టానం శనివారం రాత్రి వర్తమానం పంపారు. వర్తమానం అందుకున్న వైసీపీ శ్రేణులు మహీధర్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన పోటీ చేయడానికి అదిష్టానం క్లారిటీ ఇవ్వడంతో ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు సంతోషం వ్యక్తపరుస్తున్నారు. కాగా తెలుగుదేశం పార్టీ అభ్యర్ధి ప్రస్తుత టిడిపి ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పేరును పరిగణలోకి తీసుకున్నారు. గత రెండేళ్లుగా ఆయన తెలుగుదేశం పార్టీ కార్యకలాపాల్లో పూర్తిగా నిమగ్నమైయ్యారు. ఇంచార్జ్ నాగేశ్వరరావు పోటీ చేయడానికి పోటీకి సిద్దంగా ఉండాలని టిడిపి అధిష్టానం కబురు పంపారు. గత రెండురోజుల క్రితం మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనను కూడా ఆయన విజయవంతం చేశారు. ఈ నెల 5న తెలుగుదేశం తొలి జాబితాను విడుదల చేయనున్నారు. ఇందులో ఇంటూరి నాగేశ్వరరావుకు చోటు దక్కిందని పార్టీ అదిష్టానం వర్తమానం పంపారు. అంతేకాక శనివారం మధ్యాహ్నం రాష్ట్ర పార్టీ పరిశీలకులు అశోక్‌బాబు, నక్కా ఆనంద్‌బాబు కందుకూరు వచ్చారు. పలువురు నాయకులు, కార్యకర్తలతో చర్చలు జరిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాటాడారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నెల్లూరు ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్‌తో కూడా మాట్లాడారు. తదనంతరం ఇంటూరి నాగేశ్వరావుతో వారు మాట్లాడుతూ అందరినీ కలుపుకుపోవాలని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్ధిగా నువ్వే ఉంటావని, అందుకని పార్టీని గెలిపించే బాధ్యత మీ భుజస్కందాలపై ఉన్నాయని వారు తెలిపారు. సీనియర్ నేతలను సైతం కలుపుకునిపోవాలని వారు సూచించారు. ప్రత్యర్ధిని ఓడించాలంటే లౌక్యం, సమన్వయం అవసరమని వారు నాగేశ్వరరావుకు హితబోధ చేశారు. దీంతో నాగేశ్వరరావు పోటీచేస్తారనే సంకేతాలు క్యాడర్‌కు టిడిపి అదిష్టానం స్పష్టం చేసింది.

## అద్వానీ భాతరరత్న అందుకోవడం హర్షణీయం

**నెల్లూరు ఫిబ్రవరి 3, ప్రభాతవార్త-వైద్యం** రామజన్మభూమి పోరాటయోధుడు, రథయాత్ర నాయకుడు లాల్‌కృష్ణ అద్వానీకి కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి ఆనందాన్ని వ్యక్తంచేశాడు. శనివారం నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న బీజేపీ కార్యాలయంలో వంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో అద్వానీకి భారతరత్న రావడంతో సంబరాలు చేశాడు. ఈ సందర్భంగా శీపారెడ్డి మాట్లాడుతూ లాల్‌కృష్ణ అద్వానీ 15ఏళ్ళ వయస్సులోనే ఆర్ఎస్ఎస్‌లో చేరి, భారతీయ జనసంఘ్‌లో చురుగ్గా పనిచేశారన్నారు. దేశ 7వ ఉప ప్రధానిగా, మూడుసార్లు పార్టీ అధ్యక్షుడుగా, రాజ్యసభ సభ్యుడుగా, కేంద్రమంత్రిగా పనిచేసి, ప్రజలకు సేవ చేశాడని ఆయనని కొనియాడాడు. ఈ సంబరాల్లో జాతీయ కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర సభ్యుడు కర్నాటి ఆంజనేయరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్‌సింగ్, ఓబీసీమోర్చా జోనల్ ఇన్‌చార్జ్ ముక్కు రాధాకృష్ణగౌడ్, మిడతల రమేష్, ఇండ్ల రాఘవేంద్రచ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్‌కుమార్, మహిళామోర్చా అధ్యక్షురాలు కరణం సుభాషిణి, గంట విజయశ్రీ, భాస్కర్‌గౌడ్, దాసరి రాజేంద్రప్రసాద్, మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమాలను విస్తృతంగా ప్రచారం చేయండి




**నెల్లూరు ఫిబ్రవరి 3, ప్రభాతవార్త-వైద్యం** గత హయాంలో టీడీపీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ, జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్‌లు నాయకులు, కార్యకర్తలకు సూచించారు. శనివారం నగరంలోని గోమతినగర్‌లో ఉన్న మాజీమంత్రి పొంగూరు క్యాంపు కార్యాలయంలో నారాయణ, అబ్దుల్‌అజీజ్‌లు నగర నియోజకవర్గ నాయకులతో సమావేశం నిర్వహించారు,. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. 2024లో టీడీపీ అధికారంలోకి రాగానే పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తిచేయడంతోపాటు, నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ప్రజలకు వివరించాలన్నారు. ఎన్నికలకు చాలా తక్కువ సమయం ఉన్నందున ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త ఈ సమయంలో నిరంతరం ప్రజల్లో ఉండాలని వారు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ళ విజేతరెడ్డి, తాళ్ళపాక అనూరాధ, దొడ్డపనేని రాజానాయుడు, షేక్ కరిముల్లా, మామిడాల మధు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని విజయపందా నడిపించాలి

**కందుకూరు, ఫిబ్రవరి3, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు దిశగా పయనించేందుకు కృషి చేయాలని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీమంత్రి నక్కా ఆనందబాబు, ఎమ్మెల్సీ అశోక్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి నక్కా ఆనందబాబు మాట్లాడుతూ మండలంలోని క్లస్టం ఇంచార్జ్, యూనిట్ ఇంచార్జ్, బూత్ ఇన్‌చార్జ్ లకు పార్టీ బలోపేతానికి కృషి వచ్చే ఎన్నికల్లో చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేయాలని మాజీమంత్రి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు దిశానిర్దేశం చేశారు. అందరూ ఐకమత్యంగా పనిచేసి రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడు వచ్చిన తెలుగుదేశంపార్టీదే విజయ తీరాలకు చేర్చే విధంగా ప్రతీ ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గ నాయకులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్దాయిలో ఆడుదాం ఆంధ్రలో కోవూరు సెగ్మెంట్ సత్తా



**కోవూరు ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** నెల్లూరులోని ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన ఆడుదాం ఆంధ్రా జిల్లా స్దాయి క్రీడా పోటీలలో కోవూరు నియోజకవర్గ క్రీడా కారులు తమ సత్తా చాటి విజయకేవతనం ఎగురవేయడమే కాకుండా విశాఖపట్టణంలో జరిగే రాష్ట్ర స్దాయి క్రీడా పోటీలకు కోవూరు నియోజకవర్గ క్రీడాకారులు ఎంపికై నియోజకవర్గ పేరు ప్రతష్టలు మరింత ఇనుమడింప చేశారు. జిల్లా స్దాయిలో వాలి బాల్‌పోటీలలో కోవూరు నియోజకవర్గ పురుషులు మరియు మహిళల జట్లు మొదటి స్దానం సాదించారు. అదే విధంగా పురుషుల కబడీ విభాగంలో మొదటి స్దానం పురుషుల క్రికెట్‌లో మొదటి స్దానం ,పురుషుల కోకో విభాగంలో కూడా మొదటి స్దానం సాధించారు. అదే విధంగా మహిళా విభాగంలో కబడిలో ద్వితీయ స్దానం, క్రికెట్‌లో తృతీయస్దానం, బ్యాట్‌మెంట్‌నలో తృతీయ స్దానం సాధించారు. ఇంతటి ఘన విజయం సాధించిన క్రీడాకారులకు ఫిజికల్ డైరక్టర్లకు ,వ్యాయామ ఉపాధ్యాయులకు, నియోజకవర్గ మండస్దాయి అధికారులకు సచివాలయం సిబ్బందికిక కోవూరు ఎమ్మేల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## పనులను పూర్తి చేయలేని చేతకాని వైసీపీ



**నెల్లూరు ఫిబ్రవరి 3, ప్రభాతవార్త-వైద్యం** టీడీపీ హయాంలో నగరంలో దేశంలోనే స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు అనేక కార్యక్రమాలను చేపట్టం జరిగిందని, మిలిగిన 10శాతం పనులను కూడా పూర్తిచేయలేని చేతకాని ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ఒక్క వైసీపీ ప్రభుత్వమేనని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ విమర్శించాడు. శనివారం నగరంలోని 39వ డివిజను ఇన్‌చార్జ్ అన్నంగి ప్రసాద్ ఆధ్వర్యంలో మూలాపేటలో చేపట్టిన బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో పొంగూరు పాల్గొన్నాడు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ దేశంలోనే నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీని ఏర్పాటు చేయడం జరిగిందని, అందుకు సంబంధించిన 10శాతం పనులు ఎన్నికల కోడ్ రావడంతో ఆగిపోయాయని, ఆ 10శాతం పనులను కూడా వైసీపీ ఈ ఐదేళ్లలో పూర్తిచేయలేకపోవడం సిగ్గుచేటన్నాడు. నేను అధికారంలోకి రాగానే మిగిలిపోయిన పనులను వెంటనే పూర్తి చేస్తానని, నారాయణ స్థానికులకు హామీఇచ్చాడు. దోమలు లేని నగరంగా తీర్చిదిద్దుతానన్నాడు. ప్రస్తుతం నగరంలో కాలువల్లో పూడికలు తీసే పరిస్థితులు కూడా లేవన్నాడు. దాంతో నగరంలో విపరీతంగా దోమలు పెరిగిపోయి, ప్రజలు రోగాల బారినపడుతున్నారన్నారు. నగర ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచనతోనే, గతంలో చంద్రబాబుతో పోరాడి నగరానికి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీని తీసుకురావడం జరిగిందన్నారు. రానున్న టీడీపీ హయాంలో ఎట్టిపరిస్థితుల్లో నగరాన్ని నంబర్ సిటీగా తీర్చిదిద్దుతానని ఆయన అన్నాడు. ఈ కార్యక్రమంలో షేక్ కరిముల్లా, ముప్పాళ్ళ విజేతరెడ్డి, తాళ్ళపాక అనూరాధ, సుజనా, గోపిక, పిట్లసాయి, దిన్‌దయాల్, సుహెల్‌ఖాన్, వివేక్, తదితరులు పాల్గొన్నారు.